
# రైటర్




ఒక ప్రముఖవారపత్రికలో అతి గగుర్పాటు చెందేఒక ఎడ్వర్టైజ్‌మెంట్ మొదలయింది.

ఆ అడ్వర్టైజ్‌మెంట్ ఒక సంచలనాన్ని సృష్టించే సీరియల్ గురించి. మంత్ర, తంత్ర, తాంత్రిక శక్తులతో దెయ్యాలు, భూతాలు, చేతబడుల సబ్జెట్‌తో డీల్ చేసే నవల.

తనదైన ఒరవడిలో అడ్వర్టైజ్‌మెంట్ మొదలు పెట్టేరు ఎడిటర్. నవల ఎలా ఉంటుందో గాని ఎడ్వర్టైజ్‌మెంట్లు చూడగానే పాఠకులంతా నవల ఎప్పుడా అని ఎదురు చూడసాగేరు.

'తమ ఆత్రుతని టెలిగ్రాములూ, ఉత్తరాల ద్వారా ప్రకటించేరు. తనఒక ఎనౌన్స్‌మెంట్ ముఖ్యంగా ఇలాంటి సబ్జక్టు గురించి ప్రజల్లో ఇంత స్పందని కలుగజేస్తుందని ఎడిటర్ ఊహించలేదు. పాఠకులు ఇలాంటి సబ్జెక్ట్‌ని మళ్ళీమళ్ళీ ఎంత ఇష్టపడ్తారో అర్థం అయింది.

రెండో ఎడ్వర్టైజ్‌మెంట్ మొదటిదాన్ని మించి మరీ ఉత్సాహంతో రాసేరు.

అంతే—

అప్పటినించి ఎడిటర్ టెలిఫోన్ మ్రోగుతూనే ఉంది.

ఉత్తరాలు వేల సంఖ్యలో రాసాగేయి.

టెలిగ్రాములకయితే లెక్కేలేదు.

రోజురోజుకీ పాప్యులారిటీ పెంచుకునే ఎనౌన్సు మెంట్, పాఠకులు కనబరిచే ఎక్స్‌పెక్టేషన్— అతను చూస్తూంటే— అంత ప్రఖ్యాత ఎడిటర్‌కి ఒక్కసారిగా కొద్దిగా జంకు కలిగింది.

రీడర్స్ మామూలుగా నవల గురించి, రచయిత గురించి అనుకుంటే ఫర్వాలేదు. కాని ఇంత గొప్పగా— అసంఖ్యాకులు అనుకుంటే— తనువాళ్ళని నిరుత్సాహపరచకూడదు. వాళ్ళని తృప్తి పరచేనవల అందించగలగాలి.

ఒక రచయిత ఒక వర్గం వాడినే మెప్పించగలడు

కాని ఇలా అందర్నీ మెప్పించే రచయిత—

తను తనదైన ధోరణిలో ఒక రాయి విసిరేడు. సాధారణంగా ఒక టైటిలు ఎనౌన్సుచేయడు— ఆ టైటిలు గురించి కొద్దిగా రాయడం, తనదైన బాణీ.

రీడర్ అటుతర్వాత తను రచయిత గురించి వెతుకుతాడు.

సాధారణంగా తన పత్రికలో వచ్చే రచనలన్నీ ఆకోవకి చెందినవే. అందుకే తను సమర్థవంతమైన ఎడిటర్ కాగలిగేడు.

ఎవరూ అందుకోలేని ఎత్తులకి ఎదగగలిగేడు.

సాధారణంగా తనదైన (బ్రాండ్ ఎడ్వర్టైజ్‌మెంట్ల లాగానే ఈ ఎడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చేడు.

వచ్చిన రెస్పాన్సు చూడగానే భయంవేసింది. దానికి కారణం— పాఠకుల్ని ఇంతగా ఆకట్టుకునే సబ్జక్టుని వాళ్ళుఅనుకున్న విధంగా రాయగలిగే రచయిత కావాలి.

అలాంటి రచయిత?—

ఎడిటర్ మేధ పని చేయసాగింది.

కంప్యూటర్ లాంటి అతని మెదడులో పేర్లు వస్తున్నాయి. వాళ్ళ సామర్థ్యాన్ని బేరీజు వేస్తున్నాడు. రిజక్టు చేస్తున్నాడు.

రచయితల్నంతా క్షుణ్ణంగా మనస్సులోనే ఇంటర్వ్యూ తీసుకున్న తర్వాత అతనికి ఒకేఒక పేరు తిరిగి తిరిగి తట్టసాగింది.

అదే — అప్పటి నెంబర్ వన్ రైటర్.

అతను ఒక్కడే ఈ సబ్జక్టుకు చాలా మటుకు న్యాయం చేకూర్చగలడు.

పాఠకుల్ని కనీసం యాభైశాతం అయినా తృప్తిపరచగలడు. అంతే—

నెంబర్ వన్ రైటర్— ఎడిటర్ కలిసేరు.

ఎడిటర్ అన్ని విషయాలు మాట్లాడి అసలు విషయానికి వచ్చేడు.

''మీ ఎడ్వర్టైజ్‌మెంట్ చూడగానే నాకు రాయాలని అనిపించింది. కాని ఒకసారి ఇలాంటి అతీత శక్తుల గురించి రాసి ఇబ్బందిలో చిక్కుకున్నాను. మళ్ళీనా అని నేను మౌనంగా ఉండిపోయేను'' అన్నాడు.


ఇది మీ చేతులలో అయితేనే బాగా రాణిస్తుంది. మీరు తప్పితే మరెవరూ రాయలేరు''.

''ఇన్ని రోజులూ హాయిగా గడిచిపోయేయి. నేను గాని ఈ సబ్జక్ట్ మొదలుపెడితే ఎలాంటి టెంషన్స్ — (ప్రాబ్లమ్స్ వస్తాయో తెలియదండీ''.

''కాని కొన్ని సంవత్సరాల (క్రిందట మీరు రాసేరుగా ఇలాంటి సబ్జక్ట్‌నే''

''అప్పుడు పొజిషన్ వేరు. ఇప్పుడు స్థితివేరు. అప్పుడు రిస్క్ తీసుకునే స్థితిలో ఉండేవాడిని. ''ఇప్పుడు అన్నీ సవ్యంగా జరిగిపోవాలని అనుకుంటున్నాను''





''అయితే రాయనంటారా!.

''రాయనవికాదు కాని...'' ఎడిటర్ నెంబర్ వన్ మాటలకి అడ్డువస్తూ ''ఒక్కసారి నా (ప్రక్క గదిలోకి వెళ్ళిరారా''— అన్నాడు.

''ఎందుకు?''— అన్నాడు.

''తర్వాత చెబుతాను. ఒకసారి అయితే వెళ్ళిరండి''

నెంబర్ వన్ (ప్రక్క గదిలోకి వెళ్ళేడు.

ఆ గదంతా— వేల సంఖ్యలో ఉత్తరాలతో నిండి ఉంది. (ప్రతీ ఉత్తరం రాబోయే నవల గురించే.

వాటిని చూస్తూంటే అతని మనసులో ఆలోచనలు— తను కొన్ని సంవత్సరాల (క్రితం ఒకహైజంప్ చేసేడు. అంతే— తరువాత అదే ఎత్తులో ఉండిపోయేడు.

మళ్ళీ ఇన్ని సంవత్సరాల తర్వాత— మరొక హైజంప్‌కు (ప్రయత్నిస్తే— ఇది గాంబులే. కాని ఈ ఉత్తరాలని చూసింతర్వాత ఈ గాంబుల్ వర్త్ అనిపించింది.

ఉద్వేగంతో బయటికి వచ్చి ''నేను రాస్తున్నాను''— అన్నాడు ఎడిటర్‌తో

''థాంక్స్'' అని— ''మీ పేరు ఈ వారం ఎనౌన్స్ చేస్తున్నాను'' అన్నాడు.

''కొన్ని చాప్టర్లదాకా పేరు ఎనౌన్స్‌చేయకండి''

''సరే అదీ బాగానే ఉంటుంది'' అని ''అయితే వచ్చేవారమే (ప్రారంభం అని డేట్ ఎనౌన్స్‌చేస్తాను''

''చేయండి''.

''మీకు మొదటి చాప్టరు...''

''ఒక నాలుగు అయిదురోజుల్లో ఇస్తాను. అటుతర్వాత— రెండేసి రోజులకి ఒక చాప్టరు.''

''నాలుగు రోజులా చాలా లేట్ కదా''.

''మీకు తెలుసుగా మొదటి చాప్టరుకే నాకు సమయం ఎక్కువ తీసుకుంటుంది.

అటు తర్వాత చాలా ఫాస్ట్‌గా వెళ్ళిపోతుంది కలం.

ఎడిటర్ మూడురోజుల తర్వాత (ప్రశాంతంగా కనిపించేరు.

సెన్సేషనల్ సబ్జక్ట్‌కి సెన్సేషనల్ రైటర్.

వెంటనే డేట్ ఎనౌన్స్ చేసేసేరు.

పాఠకులలో సంచలనం.

తాము ఉవ్విళ్ళూరే సబ్జక్టు సరిగ్గా వారంలో మొదలవుతుంది.

డేట్ ఎనౌన్స్‌కాగానే (ప్రింట్ ఆర్డరు యాభైవేలు పెరిగింది.

ఎక్సైట్‌మెంట్‌తో ఎగిరి గంతేసినంత పనిచేసేరు ఎడిటర్. ''మీరు...'' అన్న ఎడిటర్ మాటల్ని తుంచివేస్తూ ''నేను ఇప్పుడే హైదరాబాదులో లాండ్ అయ్యేను. ప్లేన్‌లో నావల్ మొత్తం చదివేను. మనిషి మేధకు ....

ఎడిటర్‌కి బాగా తెలుసు ప్రింటు ఆర్డరు కొత్త సీరియల్‌కి పెరగడం గొప్ప సంగతి కాదని కాని అది అది అలానే నిలబడితే అది రచయిత సామర్థ్యం అన్నమాట.

అందుకే ఆతృతగా సీరియల్ చేతి ప్రతి గురించి ఎదురుచూడసాగేరు.

రోజులు గడుస్తున్నాయి కాని నెంబర్‌వన్ నించి ఫోన్ కూడాలేదు. అతన్ని డిస్ట్రబ్ ఎందుకు చేయడంలే అని ఊరుకున్నాడు కాని ప్రింటింగ్‌కి ఇంకా రెండే రెండురోజులు ఉండనగా— ఎడిటరే ఫోను చేసేడు.

రాంగ్ కాల్ పోయింది.

రెండోసారి ప్రయత్నించేడు.

ఫోన్ డెడ్ అయింది.

ఇలా లాభం లేదనుకుని తనే స్వయంగా కారువేసుకుని నెంబర్ వన్ యింటికి బయలుదేర బోయేడు.

అతను కుర్చీలోంచి లేచేటప్పటికి— అతని గదిలోకి ఒక మధ్య వయస్కుడు లోపలికి రావొచ్చా అని అడగకుండా వచ్చేడు.

కనీస మర్యాదలు అయినా పాటించకుండా వచ్చిన అతన్ని చూసి ఎడిటర్‌కి చిరాకు కలిగింది.

"మీరు..." అనబోయేడు విసుక్కుంటూ.

"నెంబర్ వన్ రైటర్ నన్ను మీ దగ్గరికి పంపించేడు"

అప్పటివరకూ ఉన్న విసుగు అతనిలో నశించింది. "కూర్చోండి"— అన్నాడు తనూ కుర్చీలో కూర్చుంటూ.

వచ్చిన తను కూర్చోకుండానే జేబులోంచి ఉత్తరం తీసి ఎడిటర్‌కి అందించేరు. వ్రాత పతికి బదులు ఉత్తరం కాస్త అసంతృప్తి కలిగిస్తున్నా అందుకుని దాన్ని తెరిచి చదవసాగేడు.

అందులో...

విదేశాలలో ఉన్న మా నాన్నగారు సడన్‌గా సీరియస్ అయిపోయేరని కేబిల్‌వస్తే నేను ఎవరికీ చెప్పే సమయం లేకుండా వెళ్ళిపోతున్నాను. నేను ఎప్పుడు తిరిగివస్తానో నాకే తెలియదు. సీరియల్ నేను రాయలేకపోతున్నందుకు క్షమించండి. నన్ను సంప్రదించిన తర్వాతే మీరు పత్రికలో తారీకు ప్రచురించేరు అందుకే నేను రాయలేకపోయిన ఈ సీరియల్‌ని రాసే రచయితని మీ వద్దకు పంపిస్తున్నాను ఇతను..." ఎడిటర్‌కి మిగతా లైన్లు కనిపించలేదు.

రేపటికల్లా కంపోజింగ్‌కి వెళ్ళిపోవాలి సీరియల్.

సరిగ్గా మూడురోజుల్లో మాగజైన్ బయటికి రావాలి.

అలాంటి సమయంలో...

ఒక్కరోజు టైములో ఈ సీరియల్‌ని రాసేవాళ్ళు ఎవరూ లేరు.

రాసినా— అది ఫ్లాపే.

కలవరం సర్దుకున్న మనస్సుతో ఎడిటర్ నిరాసక్తిగా ఆ మధ్య వయస్కుని చూస్తూ— "అయితే మీరు రాస్తారా" అన్నాడు పొడిగా.

తల ఊపేడు అతను.

"మీకు రాసే అనుభవం ఉందా"

లేదుగాని ఈ సబ్జెక్ట్ గురించి నాకు క్షుణ్ణంగా తెలుసు.

సీరియల్ ఎలాగూ చేతిలోంచి పోయింది.

దీన్ని ఒకటో రెండో చాప్టర్లతో ప్రచురణ అంతం చేయాలిమేము అనుకుంటూ మీరు స్క్రిప్ట్ రాసి ఇవ్వండి" అన్నాడు.

"మొదటి చాప్టరు రాసేను చూడండి"— అంటూ సంచిలోంచి కాగితాలు తీసేడు.

ఎడిటర్ వాటిని అందుకుని స్క్రిప్ట్ చదవకుండా వెనక సంతకం పెట్టేసేడు.

"మీరు చదవరా సార్"— అన్నాడు.

"అక్కరలేదు. మిమ్మల్ని చూడగానే అనుకున్నాను మీరు న్యాయం చేయగలరని"— అన్నారు వ్యంగ్యంగా.



## తపస్సు

తపస్సు చేస్తున్న కుటుంబరావుకి దేవుడు ప్రత్యక్షమయ్యాడు.

"భక్తా! నీ తపస్సుకి మెచ్చి నీకు స్వర్గలోక ప్రాప్తిని కలిగిస్తున్నాను. ఇక నీ తనువు చాలించి నాలో ఐక్యంకా" అన్నాడు దేవుడు.

"అయ్యబాబోయ్ కొంప ముంచేయకండి. నేను తపస్సు చేస్తున్నది స్వర్గలోకం కోసం కాదు. నా ముగ్గురు కూతుళ్ళ పెళ్ళికోసం" చెప్పాడు కుటుంబరావు.

—ఎం. ప్రేమ్‌కుమార్ (కెరెల్లి)

"మీరు నా మీద ఉంచిన భారానికి కృతజ్ఞుణ్ణి" అని ఇంకా అక్కడే నిలబడ్డాడు.

కదలకుండా అలానే నిలబడి ఉన్న అతన్ని చూస్తూ "ఇంకా ఏమైనా చెప్పాలా"

"చెప్పేది లేదు. ఇచ్చేది ఉంది".

"ఏంటి?"


"నేను మొదటి చాప్టర్‌కి బొమ్మకూడా వేసేను నాకు అనిపించింది మీ ఆర్టిస్టులు ఈ సబ్జెక్ట్‌కి సరిగ్గా బొమ్మ వేయలేరని".

"అదొకటా అదీ ఇవ్వండి"— నిండా మునిగిపోయేను అనుకుంటూ పేజీ అందుకున్నాడు.

దీన్ని చూడకుండా వెనక సంతకంచేసి ప్రింటింగ్‌కి పంపించేసేరు. ఎదురుగుండా నిలబడి ఉన్న అతను "ఇక నేను వెళ్తాను సార్" అన్నాడు.

మీదే ఆలస్యం" అని మనసులో అనుకుని వెళ్ళబోతూన్న అతనితో "మీ అడ్రస్ రాసి ఇవ్వండి" అన్నాడు..

అతను దబదబా ఒక తెల్ల కాగితం మీద తన



## సినీ 'మాయ'

నటుడ్ని కావాలని మద్రాసు వచ్చాను. సినిమా మాయలో తట్టుకోలేక. ఆ ఉద్దేశం మార్చుకుని రచయితగా, దర్శకుడిగా స్థిరపడ్డాను. 'స్వర్గం నరకం' చిత్రంలో అనుకోని పరిస్థితులలో నటుడిగా కనిపించాను. ఆ తరువాత నేను దర్శకత్వం చేసిన చిత్రాలలో వేషాలు వేశాను. మొట్టమొదటి బయటి చిత్రం 'మామగారు'లో పూర్తి కేరెక్టర్ వేసి మీ అభిమానాన్ని మూరగొన్నాను. ఇహ వేషాలు వెయ్యాల్సి వస్తుందేమో... అన్నారు దర్శకరత్న దాసరి నారాయణరావు. దర్శకుడిగా అపజయాలు చూడటం కన్నా నటుడిగా విజయాలు చూడటం బాగుం దనుకుంటూ దాసరికి.

—కృష్ణజీ





కథ

"నేనో కథ రాసాను సార్"
అని కథ ఇచ్చాడు భీమారావు.

"కథ ఇంతకుముందు ఏదో పత్రికలో వచ్చినట్టుందే" అన్నారు ఎడిటర్ కథ చదివి.

"అలాగా సార్. అయితే రచన అని కాకుండా సేకరణ అని రాసుకోండి సార్" తాపీగా చెప్పాడు భీమారావు.

—అడబాల సూర్యనారాయణ (తుని)

ఎ్రడస్ రాసి ఇచ్చేడు.

దాన్ని డ్రాయరులోకి విసిరేసేడు.

పత్రికలో పడ్డ ప్రతీ దానికీ పారితోషికం తప్పనిసరి. అప్పుడు ఈ ఎ్రడస్ అవసరం ఉంటుంది.

మూడురోజులు ఎడిటర్‌కి నిద్రలేదు. అతని జీవితంలో ఇది వొక పెద్దదెబ్బ. అన్నీ తన చేతులలోంచి దాటిపోనివ్వడు ఎప్పుడూ ఇది ఎలానో దాటిపోయింది.

డేట్ ఎనౌన్స్‌చేసి సీరియల్ అందీ ఇకపోతే పత్రిక ఉనిక్కే దెబ్బతింటుంది.

అందుకే తప్పనిసరి పరిస్థితుల్లో మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ప్రింట్ చేయవలసి వచ్చింది.

నాలుగోరోజు— అందరికీ తెల్లవారింది.

కాని ఎడిటర్‌కో—

అది మాగజైన్ రిలీజ్ అయినరోజు.

ఈ సమయానికి పత్రిక రిలీజ్ అయి ఉంటుంది.

అసంఖ్యాక పాఠకులు ముఖం కడుక్కోకుండా మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ చదివి ఉంటారు. చాలా నీరసపడిపోయి ఉంటారు.

ఇంతేనా అని అనుకుని ఉంటారు.

ఎడిటర్ నీ అహం ఈరోజుతో సమాప్తి—

అన్న ఆలోచనలు అతనికి వస్తూంటే— అప్పుడు మ్రోగింది.

ఫోన్ ఎత్తేడు.

"హలో"— అన్న బరువైన గొంతుక.

ఆ గొంతుక అతనికి అతిసుపరిచితమైంది. ఏదైనా అతి ముఖ్యమైన విషయం ఉంటేనే గాని ఆ గొంతుక వినపడదు.

ఆ ఫోన్ ఎందుకు వచ్చిందో అతనికి తెలుసు.

"సార్... సీరియల్..." అంటూ తనే ఎక్స్‌ప్లయిన్ చేయబోయేడు ఎడిటర్.

"ఆ సీరియల్. ఎక్సలెంట్ మాస్టర్‌పీస్. నేను అలాంటి నవల ఏ భాషలోనూ చదవలేదు".

తన ఓనరు సర్‌కాస్టిక్‌గా మాట్లాడుతున్నారు.

"సార్... " తిరిగి చెప్పబోయేరు ఎడిటర్.

"కంగ్రాట్స్. మీ కృషి చాలా గొప్పది మన మాగజైన్‌నే మిగతా పత్రికల్లో కలికితురాయిగా చేయగలిగే మీ కృషికి హాట్స్‌ఆఫ్"

ఆ ధోరణిలో హేళన లేదు. చాలా నిజాయితీగా ఉన్నాయి ఆ మాటలు.

"థాంక్స్ సార్" అన్నాడు.

"ఆ సీరియల్‌కి ఫోటో ఎవరు వేసేరు"

"బాగా లేదా"

"అందులో ఉండే రిచ్‌నెస్— గీతలూ— ఏ పికాసో మళ్ళీ పుట్టుకవచ్చినట్టుంది".

ఈ మాటల్లోనూ నిజాయితీ ధ్వనించింది.

"తపస్సులాంటి నీ కృషి సాటిలేనిది. కీపిట్ అప్" అంటూ డిస్‌కనెక్ట్ అయింది.

ఫోన్ పెట్టగానే ఎడిటర్ పాంటు వేసుకుని పరిగెత్తేడు బయటికి.

కారులో తిన్నగా పేపర్ షాపు దగ్గరికి వెళ్ళి— మాగజైన్ కొనుక్కుని కారులోనే చదవసాగేరు.

లార్జెస్ట్ సర్క్యులేటెడ్ వీక్లీ ఎడిటర్— తన మాగజైను తనే కొనుక్కుని చదువుతున్నాడు. ఇలా ఏ ఎడిటర్‌కీ జరుగలేదేమో.

"సశేషం"— అన్న దాకా చదివి అలానే మ్రాన్పడి ఉండిపోయేడు.

ఫెంటాస్టిక్.

ఫెంటాస్టిక్.

ఫెంటాస్టిక్.

అని వెలువడిన అతని నోటినించి—"నువ్వు రాయి లేకపోయినా నిన్ను మించిన రచయితని చూపించినందుకు థాంక్స్"— అన్న మాటలు వెలువడ్డాయి.

* * *

సరిగ్గా ఆరు నెలలు సాగింది ఆ సీరియల్.

పత్రిక బ్లాకులో అమ్ముడుపోయింది.

ప్రింటింగ్ ఆర్డరు పదింతలు చేసినా సరిపోదని భావించిన యాజమాన్యం— ఒకేకాపీని వీలైనంత వరకూ సర్క్యులేట్ చేయమని మనవి చేసింది.

ఆ సీరియల్ రచయిత మాత్రం తిరిగి ఎడిటర్‌ని కలవలేదు.

ఈ వారం— ఈ వారం అంటూ ఎదురు చూసిన ఎడిటర్ — ఆఖరి ఇన్‌స్టాల్‌మెంట్ మార్కెట్‌లోకి రిలీజ్ అయినా ఇంకా ఆ రచయిత తన్ను కలవకపోయేటప్పటికి ఆశ్చర్యం అనిపించింది.


ఈ రోజు తను అతన్ని కలవాలి.

మనస్ఫూర్తిగా ప్రశంసించాలి అని అనుకున్న ఎడిటర్ రచయిత చిరునామా కాగితం గురించి డ్రాయర్ తీయబోయేడు.

అప్పుడు మ్రోగింది ఫోన్.

హలో అన్నాడు ఎడిటర్.

"నేను—" అంటూ నెంబర్ వన్ రైటర్






స్నేహ బంధం

జాకీ ష్రాఫ్, డాని డెంజాంగప్ప

ం మధ్య మంచి స్నేహం ఉంది. బెస్ట్ ఫ్రెండ్స్.

సినిమా కథల్లోలా నిజ జీవితంలో కూడా ఇద్దరూ వియ్యంకులు అయి స్నేహాన్ని బంధుత్వంగా చేసుకుందామను కున్నారు. కానీ ఇద్దరికీ కొడుకులే పుట్టారు. ఇది రెండేళ్ళ పైమాట.

దానికి... కూతురు పుట్టడంతో వాళ్ళిద్దరి మధ్య బంధుత్వం ఏర్పడడానికి అవకాశం కలిగింది.

రెండేళ్ళ తన కొడుక్కి రెండు నెల్ల 'పెమా'ని చేసుకోవడానికి బాకీ ఉత్సాహం చూపిస్తోంటే దానీ కూడా సంతోషంగానే అంగీకారం చెప్తున్నాడు.

—వింజమూరి కృష్ణమూర్తి

కంఠం పలికింది.

ఎక్సైట్‌మెంట్‌తో ఎగిరి గంతేసినంత పనిచేసేరు ఎడిటర్.

"మీరు..." అన్న ఎడిటర్ మాటల్ని తుంచివేస్తూ "నేను ఇప్పుడే హైదరాబాదులో లాండ్ అయ్యేను. ప్లేన్‌లో నావల్ మొత్తం చదివేను. మనిషి మేథకు అందని "ఒక మిరకిల్ ఈ కథ" అని "మిమ్మల్ని కాంప్లిమెంట్ చేయాలి సమయం లేకపోయినా గొప్ప రచయితని వెతికి పట్టుకున్నందుకు".

"నేను పట్టుకోవడం ఏమిటండీ మీరే కదా ఉత్తరం ఇచ్చి రచయితని పంపించేరు".

"నేను ఉత్తరం ఇవ్వడం ఏమిటండీ నేను కనిపించటం ఏమిటి"

"మీరు నాకు మెసేజ్ ఏమీ ఇవ్వకుండా వెళ్ళేరా"

"నేను మా నాన్నగారు సీరియస్‌గా ఉన్నారని తెలియగానే ఎలా అప్‌సెట్ అయి వెళ్ళేనో మీకు తెలియదు. నాన్నగారికీ నాకూ ఉన్న ఎటాచ్‌మెంట్ మీకు తెలుసు"గా

"ఇప్పుడు ఆయన ఎలాడున్నారు"

"చాలా గొప్పగా పికప్ అయ్యేరు"

ఆరు నెలలు—

రాస్తానన్న నెంబర్‌వన్ రైటర్ విదేశాలకు వెళ్ళడం.

ప్రపంచంలో అతన్ని బంధించగలిగే ఒక్క బంధమే అతన్ని బంధించడం.

అతను పంపించకుండానే ఒక అనామిక రచయిత రావడం.

తర్వాత అతనికి కనిపించకపోవడం.

ఇవన్నీ ఒకటి తర్వాత ఒకటి కలుపుతూంటే— ఇది కథకాదు— అని పించింది ఎడిటర్‌కి.

"సార్"— అని అవతలవైపునించి.

"యస్"— అన్నాడు నెంబర్ వన్ రైటర్‌తో— తన ఆలోచనలకి అంతరాయం కలిగిస్తూ.

"మీరు నేను పంపించేను అని అంటున్నారు"

"ఫర్‌గెట్ ఎబౌట్ యిట్" అంటూ ఫోను పెట్టేసి డ్రాయరు తీసి వెతికేడు ఆ రచయిత చిరునామా గురించి.

ఎడిటర్‌కి ఎడ్రస్ కాగితం కనిపించింది.

ఎక్సయిట్‌మెంట్‌తో వెంటనే బయలుదేరేడు.

ఊరవతల—

ప్రశాంతమయిన వాతావరణంలో

ముచ్చటగా పదిపదిహేను ఇళ్ళు ఉన్న ఒక కాలనీలో చేరుకున్నాడు.

అతి కష్టంమీద ఇంటి నెంబరు కనుక్కుని— ఆ ఇంటి ముందరకు వచ్చేడు.

అతనికి వేసి ఉన్న తలుపు కనిపించింది.

ఆ తలుపుకు ఒక తాళం.

ప్రక్కవాళ్ళను అడిగేడు ఆ ఇంటి యజమాని గురించి.

అతను పోయి సంవత్సరం అయిందన్నారువాళ్ళు.

అలాగే నిలబడిపోయేడు నోటమాట రాక.

అలా ఎంతసేపు ఉన్నాడో...

అతను కదలబోయేటప్పటికి అతను ఎవర్ని అయితే అడిగేడో ఆతను "మీరు వస్తారు. మీకియ్యమని మీ స్నేహితుడు ఒక కవరు అందించేడు"— అంటూ కవరిచ్చేడు.

"నేను ఎవర్నో నీకు తెలుసా?"

"మీరు ప్రఖ్యాత ఎడిటర్..."

ఆత్రంగా కవరు విప్పేరు ఎడిటర్.

అందులో — "థాంక్స్" అన్న మాటలు బొగ్గుతో రాసి ఉన్నాయి.

ఫ్రమ్ ఎడ్రస్ ఉండవలసినచోట— శ్మశానవాటిక అని ఉంది.

అంటే?—

తన సీరియల్ రచయిత?

అతనికి భయంవేయలేదు.



ఏజెన్సీ

"నీ కసలు బుర్రే లేదు! మా హెయిర్ ఆయిల్ ఏజెన్సీ తీసుకొని ఎలా అమ్మగలనను కొంటున్నావ్?" అడిగాడు రేవంత్‌ను ఆ సంస్థ మేనేజర్.

"అలా అయితే నా ఫ్రెండ్ ఒకడు ప్రాలు అమ్ముతున్నాడు... దానికేమంటారు?" గడుసుగా బదులిచ్చాడు రేవంత్.

—జోకర్ (హైదరాబాద్)

రెండింతలైన ఎక్సయిట్‌మెంట్‌తో సాగిపోసాగేరు.

కారు డ్రయివ్ చేస్తున్న అతనిలో ఒక చిలిపి ఆలోచన "ఈ సీరియల్ రెండో పార్ట్ అతి తొందరలో ఆరంభం అని ఎడ్వర్టైజ్‌మెంట్ ఇస్తే?— ఆ రచయిత తిరిగి సహకరిస్తాడా? ఊహలు.

ఎడిటర్ మేధ పనిచేస్తూంటే, దాన్ని పదును పెట్టే ఊహలు.

* * *

మానవ మాత్రులకెవరికీ సాధ్యం కానంతగా ఈ సబ్జెక్ట్‌ని డీల్ చేసేరు ఒక రచయిత—

అతనికే ఈ కథ అంకితం—



# డాన్స్ డైరెక్టర్

'పంచకళ్యాణి' అనే చిత్రంలో రాజ్యలక్ష్మి పేరుతో హీరోయిన్‌గా పరిచయమయి తర్వాత అనూరాధగా మారిన నృత్యతారగా మంచి గుర్తింపును తెచ్చుకుంది.

అనూరాధ ఆ మధ్య వివాహం చేసుకుని తల్లిగా కూడా మారింది.

ఇప్పుడు అనూరాధ నృత్య దర్శకురాలయింది.

అనూరాధ డాన్స్ డైరెక్టర్‌గా కొన్ని తమిళ కన్నడ చిత్రాలకు పనిచేస్తోంది ప్పుడు. తెలుగుకి త్వరలోనే రావచ్చు.

బి.వి.జగన్మోహన రావ్

